సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 — శనివారం 31 అక్టోబర్ 2026

అభివృద్ధికి సైకిల్ గుర్తే ఆయుధం..!!

తాడిపత్రి వీధుల్లో స్టెప్పులేసిన జేసీ ప్రభాకర్ రెడ్డి.

....చివరి రోజున ప్రచార జోరు పెంచిన ఎమ్మెల్యే.

...పట్టణ పుర వీధుల్లో జేసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శనలి

....తాడిపత్రి అభివృద్ధికి సైకిల్ గుర్తే ఆయుధం..

కూటమి అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలి



పదేళ్ల పాలనలో... అన్ లిమిటెడ్ డెవలప్మెంట్ చేసాం..!!

....కూటమి పాలనలో మరింత చేయబోతున్నాం.

ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి ఐదేళ్లు వెనుకబడింది..

-.....కూటమిపాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది









కూటమి అభ్యర్థులను గెలిపిస్తే,.... రాష్ట్రంలోని ఆదర్శంగా దుర్గం మున్సిపాలిటీ..!!

పసుపు సైనికులతో ఎంపీ అంబికా, ఎమ్మెల్యే అమిలినేని.

వాల్మీకి సర్కిల్ నుంచి టీ సర్కిల్ వరకు భారీ రోడ్ షో



కళ్యాణదుర్గం, అక్టోబర్ 30 సీమవార్త:

కళ్యాణదుర్గం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కూటమి శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించాయి. పసుపు సైనికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మి తిమ్మరాజు, 32 మంది కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వాల్మీకి సర్కిల్ నుంచి ప్రారంభమైన రోడ్ షో పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా టీ సర్కిల్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా నాయకులకు ప్రజలు ఘన - మిగతా3లో


డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి, సంక్షేమం పరుగులు.

...స్థానిక ఎన్నికలు జరగకుండా వైఎస్ జగన్ అడ్డుపడుతున్నాడు.

....స్థానిక ఎన్నికలు జరిగితే 16వ ఆర్థిక సంఘం నిధులతో రాష్ట్రం మరింత అభివృద్ధి

.....కూటమి పార్టీల అభ్యర్థులకు గెలిపించాలి. .....హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి.

పెనుగొండ అక్టోబర్ 30 సీమ వార్త.



దేశంలో ప్రధానమంత్రి మోడీ , రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి పరుగులుతొక్కుతోందని హిందూపురం పార్లమెంట్ సభ్యులు పీకే పార్థసారథి తెలిపారు. శుక్రవారం పట్టణములోని పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ దేశం రాష్ట్రం అభివృద్ధి జరుగుతున్న క్రమంలో జరుగుతున్న స్థానిక ఎన్నికలు జరగకుండా ఆపాలని ఉద్దేశంతో వైయస్సార్సీపి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు అడ్డుపడుతూ దాదాపు 59 కేసులు వేశారని,ఎన్నికల జరగకుండా ఆపాలని చూస్తున్నారని, స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగితే 16వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 12,600 కోట్లు రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ప్రకారం ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి అందించడం జరుగుతోందని, అందులో 42,69,000 వేల మందికి 20 వేల కోట్ల రూపాయలు అందుతుందని, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, దీపం పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ అందించడం జరుగుతుందని. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా పరిశ్రమలు ఈ రాష్ట్రానికి తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నారని, మెగా డీఎస్సీ నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు, పోలీస్ రిక్రూట్మెంట్, తదితర ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందని, పెన్షన్లు అన్నా క్యాంటీన్ లు ఇప్పటికే 90% హామీలు నెరవేర్చడం జరిగిందని తెలిపారు. మాట తప్పం మడమతిప్పం ఇచ్చిన హామీలు 100% నెరవేరుస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు అనేకసార్లు పెంచడం జరిగిందని, కూటమి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచడం లేదన్నారు. కూటం ప్రభుత్వం ఉంటేనే ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఎంపీ తెలిపారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రోడ్లు, రహదారులు అభివృద్ధి జరిగిందన్నారు, తెలుగుదేశం పార్టీ,బిజెపి, జనసేనపార్టీ ల కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు స్థానిక ఎన్నికలలో కూటమి భాగస్వామ్య పార్టీల అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నానని ఎంపీ బీకే పార్థసారథి

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా.

వార్డు అభివృద్ధే మా లక్ష్యం.

18 వ వార్డు జనసేన అభ్యర్థి జూటూరు వెంకటేష్.

ధర్మవరం అక్టోబర్ 30 సీమ వార్త : ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జూటూరు వెంకటేష్ (ఎంవీవీ వెంకీ) హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 18వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. తన తండ్రి జూటూరు రమణయ్య ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూ గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, కరోనా సమయంలో వరుసగా 45 రోజులపాటు సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. తన తండ్రి సేవా స్ఫూర్తితో తాను కూడా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. స్నేహితుల సహకారంతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, కరోనా సమయంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలన్నదే తన అభిమతమని స్పష్టం చేశారు. 18వ వార్డు ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే, వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెంకటేష్ హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు



అందుబాటులో ఉండటమే కాకుండా, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా బలిజ, ఆర్యవైశ్య, చేనేత సామాజిక వర్గాలకు చెందిన పలువురు కుటుంబ సభ్యులు తనకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. కూటమి మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని 18వ వార్డు ప్రజలకు జూటూరు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుంతకల్ పట్టణంలో పోలీసుల రూట్ మార్చ్

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి డీఎస్పీ బి. శ్రీనివాసరావు



గుంతకల్ అక్టోబర్ 30 సీమా వార్త గుంతకల్ పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించేందుకు గుంతకల్ డీఎస్పీ శ్రీ బి. శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో పోలీసుల రూట్ మార్చ్ నిర్వహించారు.గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ రూట్ మార్చ్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల సమయంలో పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భరోసా కల్పించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపడుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుంతకల్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐలు సురేష్ బాబు, గౌస్ భాషా, వెంకటస్వామి, కళ్యాణ్, బాలమని, పోలీస్ స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీనగర్ ప్రజల సమస్యపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ స్పందన

రైల్వే అధికారులకు లేఖ రాసిన మంత్రి సత్యకుమార్ యాదవ్....

20 కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 సీమవార్త : ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. గాంధీనగర్‌లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం వల్ల సుమారు 20 నివాస కుటుంబాలకు రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్తూ గుంతకల్లు డివిజన్ దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్‌కు లేఖ రాశారు. గాంధీనగర్ నివాసితులు అందించిన వినతిపత్రాన్ని లేఖకు జతచేసి, సమస్య తీవ్రతను పరిశీలించి బాధిత కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గాంధీనగర్‌లోని కుటుంబాలు దాదాపు ఆరు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నాయని, 1977లో తమకు ప్రభుత్వ పట్టాలు కూడా మంజూరయ్యాయని స్థానికులు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం వల్ల తమ ఇళ్లకు వెళ్లేందుకు, తిరిగి బయటకు వచ్చేందుకు ఉన్న మార్గానికి ఆటంకం కలిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సుమారు 20 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తమ నివాసాలకు రాకపోకలు సాగించేందుకు సుమారు 25 అడుగుల వెడల్పుతో దారి కల్పించాలని, లేదంటే తమకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న మంత్రి, సంబంధిత రైల్వే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, భూమి రికార్డులు, ప్రస్తుతం ఉన్న రాకపోకల మార్గాలను పరిశీలించాలని లేఖలో సూచించారు. రైల్వే నిబంధనలకు అనుగుణంగా బాధిత కుటుంబాలకు అనువైన రాకపోకల మార్గం కల్పించే అవకాశాలను పరిశీలించి, సమస్యకు తగిన పరిష్కారం చూపాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, తీసుకున్న చర్యలపై నివేదికను తన కార్యాలయానికి పంపించాలని రైల్వే అధికారులను విజ్ఞప్తి చేశారు.ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చే సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అవ్వాతాతలకు, వికలాంగులకు ఒకటో తారీఖు పండుగ రోజు గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్ అక్టోబర్ 30 సీమా వార్త గుంతకల్ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన గుమ్మనూరు నారాయణస్వామి,గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్ మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గారు చైర్మన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ గారు, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చైర్మన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ గారితో పాటు 1వ వార్డు టీడీపీ అభ్యర్థి ఉడుదల ప్రభాకర్, 14వ వార్డు అభ్యర్థి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, 23వ వార్డు అభ్యర్థి గుమ్మనూరు పార్వతి గార్లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా నారాయణస్వామి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో అవ్వాతాతలకు, వికలాంగులకు ప్రతి నెలా ఒకటో తేదీ పండుగ వాతావరణం తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులకు రూ.4,000, డయాలసిస్ రోగులకు రూ.10,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పింఛన్లు అందిస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు.అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20,000, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, టీటీడీ ప్రత్యేక నిధుల ద్వారా దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా పెట్టుబడులను ప్రోత్సహిస్తూ 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.గుంతకల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని, పట్టణ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని అన్నారు.ప్రజల వద్దకు వెళ్లి తాము చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీ కూటమికే ఉందని పేర్కొంటూ, వైసీపీ నాయకుల మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాబోయే ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ గారితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులందరికీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి గుంతకల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని గుమ్మనూరు నారాయణస్వామి కోరారు.

మంత్రి సవితమ్మ అభివృద్ధి చూడండి....సైకిల్ గుర్తు కు ఓటేయండి.

:-అభివృద్ధి ని చూసి ఓటేయండి.

:-చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి.

:-10వవార్డు అభ్యర్థి

:-బోయ నాగలక్ష్మమ్మ.



పెనుకొండ అక్టోబర్ 30సీమవార్త. సైకిల్ గుర్తు కు ఓటువేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి,10వవార్డు అభ్యర్థి బోయనాగలక్ష్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 10వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు.కార్య కర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో ప్రవేశ పెట్టిన పథకాలు,ము న్సిపాలటీలో మంత్రి సవితమ్మ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. మంత్రి సవితమ్మ సహకారం తో రూ.751 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరగాయన్నారు. నన్ను గెలిపిస్తే 10వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. డ్రైనేజీ, రోడ్లు, ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి చారిస్తానన్నారు. మీనమ్మకాన్ని వమ్ము చేయనని, వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన తపనన్నారు.కావున సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలన్నారు.

పట్టణములో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి.

35వ వార్డ్ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి.



ధర్మవరం అక్టోబర్ 30 సీమ వార్త; ధర్మవరం పట్టణంలోని 35వ వార్డు సమస్యలను పరిష్కరించేలా తాను కృషి చేస్తానని, వార్డు అభివృద్ధికి మీ ఓటు ఎంతో అవసరమని, గతంలో పట్టణంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 35 వ వార్డులో వారు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రతి ఇంటిలోనూ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వార్డు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరొకసారి వైఎస్ఆర్సిపి పార్టీకి అవకాశం ఇచ్చే మరింత అభివృద్ధికి పాటుపడుతానని వారు స్పష్టం చేశారు. కావున ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి నాకు మరోసారి సేవ కల్పించేందుకు అవకాశం ఇమ్మని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైయస్సార్ పార్టీ నాయకుడు కాచర్ల ఆంజనేయులు కూడా అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారు కోరారు. వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమయ్యారు. ప్రజలు మీ ఇంటి బిడ్డగా నన్ను భావించి దీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెలుపు బాటలో దూసుకుపోతున్న 12 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్


గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలకు అభ్యర్థన



ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 సీమ వార్త : ధర్మవరం పట్టణం లోని నాగులబావి వీధి స్వతంత్ర అభ్యర్థిగా 12 వార్డులో గ్యాస్ గుర్తుతో భారీ మెజార్టీ దిశగ దూసుకెళ్తున్న గులగాని సోమశేఖర్. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 12 వ వార్డులో ప్రచారం సాగిస్తున్న సోమశేఖర్ వార్డు ప్రజలకి డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలను సమకూర్చుతానని వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఓటర్లకు హామీ ఇచ్చారు.పరిశుభ్రత మరియు డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సోమశేఖర్ తెలిపారు. కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత వార్డులోని ప్రతి ఇంటికి సంవత్సరానికి ఒక గ్యాస్ సిలిండర్ ఉచితంగా పంపిణీ చేస్తానని ఓటర్లకు హామీని ఇచ్చారు.స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్ చేపట్టిన ప్రచారానికి 12వ వార్డులోని మహిళలు, వృద్ధులు,యువత నుంచి విశేష స్పందన లభించింది. 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్ గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరితో మమేకమవుతూ, వార్డు అభివృద్ధి లక్ష్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తానని వార్డు ప్రజలకు తెలిపారు.

డి.హీరేహాల్ 1వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు

...ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఏ.లతా, ఆర్.నీలమ్మ తదితరులు.



డి.హీరేహాల్, అక్టోబర్ 30 (సీమవార్త): మండల కేంద్రంలోని 1వ వార్డులో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ తరఫున జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏ.లతా, ఆర్.నీలమ్మకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డులో ప్రచారం నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. వార్డులోని వివిధ వీధుల్లో పర్యటించిన నాయకులు స్థానికులతో మాట్లాడి ఎన్నికల ప్రచారం చేపట్టారు. అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భర్త వన్నూరుస్వామి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, హనుమంతరెడ్డి, సింగాడి మంజునాథ్, శివరెడ్డి, శంకరప్ప, లోకేష్, తిమ్మారెడ్డి, కురువ మల్లప్ప, ఐదుగుడి బసప్ప, దుర్గేష్, ఇమ్రాన్, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో చిన్నారి హర్షిని పుట్టినరోజు వేడుకలు.....

కేక్ కట్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బత్తల పెద్ద వెంకటరమణ, మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్.....



నంబులపూలకుంట: అక్టోబర్ 30 (సీమవార్త):కాల్వపల్లి ధర్మానాయుడు చిన్న కుమార్తె కాల్వపల్లి హర్షిని పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మానాయుడు ఆహ్వానం మేరకు ఆయనకు బత్తల పెద్ద వెంకటరమణ, మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారి హర్షిని పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యుల మధ్య ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్ పాల్గొని చిన్నారి చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చి తన కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్న బత్తల పెద్ద వెంకటరమణ, మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్ లు ధర్మానాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఆహ్వానం మేరకు వేడుకలకు విచ్చేసిన పెద్దలకు, బంధువులకు, స్నేహితులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్దలందరికీ శిరస్సు వంచి నమస్కరించారు.

ధర్మవరంలో వైయస్ఆర్సీపీ పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక



ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని కొత్తపేట 39వ వార్డుకి సంబంధించిన బిజెపి మరియు టిడిపి కి చెందిన 25 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని కొత్తపేట 39 వ వార్డు చెందిన నరేష్ మరియు వారి మిత్రబృందం బిజెపి మరియు టిడిపి పార్టీకి చెందిన 25 కుటుంబాల వారు వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. నరేష్ మరియు వారి మిత్ర బృందానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నె కొత్తపల్లి నెంబర్ టు ఎంపీటీసీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి.



అక్టోబర్ 30 సీమ వార్త.చేనేకొత్తపల్లి మండల కేంద్రంలో. ఎంపీటీసీ రెండు అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డి. ప్రచారంలో దూసుకు వెళ్తున్నాడు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. మాడెం సూర్యనారాయణ రెడ్డి. ఓట్లను అభ్యర్థిస్తూ. ఓటు వేయాలని తెలిపారు. వారితో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొని. ఇంటింటా తిరుగుతూ. ప్రభుత్వం ఉంది కాబట్టి అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. వీరితోపాటు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని. బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాయకులు చెన్నె కొత్తపల్లి లో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

నాలుగు కేటగిరీలుగా గుర్తించి వేతనాలు పెంచాలి: వనంపల్లి జైపాల్ రెడ్డి

కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి..





రాజేంద్రనగర్,అక్టోబర్30(సూర్యరేఖ)తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు వేలంకి లక్ష్మారెడ్డి నేతృత్వంలో లెనిన్ నగర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారిని నాలుగు కేటగిరీలుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని సూచించారు.కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,ఆ కార్పొరేషన్ ద్వారానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అన్‌స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.26వేలు,సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.30 వేలు,స్కిల్డ్ కార్మికులకు రూ.36 వేలు,హైస్కిల్డ్ కార్మికులకు రూ.42వేలు వేతనం అమలు చేయాలని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికులకు ఎనిమిది పండుగ సెలవులు,15క్యాజువల్ సెలవులు అమలు చేయాలని గతంలో గ్రేటర్ హైదరాబాద్ స్పెషల్ మున్సిపల్ కమిషనర్ సర్క్యులర్ నంబర్ 1906/రాజు/దీ1/+నవీజ/2026-216 ద్వారా జూన్ 19,2026న ఆదేశాలు జారీ చేసినప్పటికీ జోనల్ స్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు.జాతీయ పండుగలు,క్యాజువల్ సెలవులను కార్మికులకు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.విధి నిర్వహణలో మరణించే కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా,అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు.మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చుల కింద రూ.30 వేలు,60 సంవత్సరాల వయోపరిమితి పూర్తి చేసుకున్న కార్మికులకు రూ.10లక్షల పదవీ విరమణ ప్రయోజనం అందించాలని కోరారు.బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో బస్తీలు విస్తరిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు అనుగుణంగా కొత్తగా కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి, నరసింహ ,ప్రభాకర్,కుమారస్వామి,రాజు,కరుణాకర్,యాదయ్య,మోహందర్,అంజయ్యతో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

పులివెందులలో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్



పులివెందుల అక్టోబర్ 30 (సీమ వార్త):మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు పోలీసుశాఖ పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టింది. శుక్రవారం పులివెందులలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాత్ పూలంగళ్ల సర్కిల్, పాత బస్టాండ్, నుంచి పోలీస్ స్టేషన్ వరకు సాగింది. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఉంటుందన్నారు.

12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కి ప్రచారంలో భారీ స్పందన.

ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఒక గ్యాస్ సిలిండర్ ఉచితం.

మహిళా ఓటర్ల నుండి విశేష స్పందన.

గెలుపు బాటలో దూసుకెళ్తున్న స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్.



ధర్మవరం అక్టోబర్ 30 సీమ వార్త: ధర్మవరం మున్సిపాలిటీ 12వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గులగాని సోమశేఖర్ గ్యాస్ సిలిండర్ గుర్తుతో ప్రజల ముందుకు వస్తున్నారని, పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరితో మమేకమవుతూ, వార్డు అభివృద్ధి లక్ష్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నానని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు, వార్డు సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండటమే తన లక్ష్యమని తెలియజేస్తున్నారు. కావున దయచేసి ప్రజలందరూ గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్ అభ్యర్థించారు.నాకు పదవి ముఖ్యం కాదు ప్రజాసేవే నా ప్రయాణం అని తెలియజేశారు.

పులివెందులలో అలజడులు సృష్టించేందుకు బీటెక్ రవి కుట్రలు

- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల అక్టోబర్ 30 (సీమ వార్త): పులివెందులలో ఎన్నికల రోజున అలజడలు సృష్టించేందుకు బీటెక్ రవి కుట్రలు పన్నారని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు,రాజకీయ ప్రయోజనాల కోసం పులివెందులలో అశాంతిని సృష్టించే ప్రయత్నాలు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. ప్రశాంతంగా ఉన్న పులివెందుల ప్రాంతంలో అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు, లోకేష్ కుట్రలు చేస్తున్నారని అవినాష్ రెడ్డి ఆరోపించారు. వారి దిశానిర్దేశంలోనే జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రెండు రోజుల క్రితం పులివెందులలో నిర్వహించిన బహిరంగ సభకు జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి రౌడీలు, గూండాలను తీసుకొచ్చారని ఆరోపించారు. స్థానికంగా టీడీపీకి తగినంత ప్రజాబలం లేదనే కారణంతోనే ఇతర ప్రాంతాల నుంచి జనసమీకరణ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని బీటెక్ రవి కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి వంటి పథకాలు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ప్రజలను ఓట్లు అడగడం ఏమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడుస్తున్నా పులివెందుల ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రూ.530 కోట్ల వ్యయంతో పులివెందులలో వైద్య కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అందులో 50 వైద్య విద్య సీట్లను జాతీయ వైద్య కమిషన్ కేటాయించిందని గుర్తుచేశారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ఆ సీట్లను వెనక్కి పంపడం సరికాదని విమర్శించారు. రెండు దశాబ్దాల క్రితం జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ ప్రస్తుతం పులివెందులలో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించేందుకు బీటెక్ రవి, ఆదినారాయణరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలను తీసుకువచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో ప్రాంతం అభివృద్ధి చెందిందో, ఏ నాయకత్వం ప్రజలకు ఉపయోగపడిందో ఓటర్లు బేరీజు వేసుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలతో పాటు 20 వార్డుల్లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

బీరువా గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.. ప్రజలకు అందుబాటులో ఉంటా: కొత్తపల్లి మహేంద్ర



బొమ్మనహాళ్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి మహేంద్ర ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా తన ఎన్నికల గుర్తు అయిన బీరువా గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి మహేంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని, జడ్పీటీసీగా గెలిపిస్తే మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.మీ ఇంటి బిడ్డగా, మీలో ఒకరిగా ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఐదేళ్లపాటు ప్రజల మధ్యనే ఉంటూ మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని కోరారు. వ్యక్తిగత స్వార్థం కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును బీరువా గుర్తుపై వేసి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కొత్తపల్లి మహేంద్ర అభిమానులు, అనుచరులు, గ్రామస్తులు పాల్గొని ప్రచారానికి మద్దతు తెలిపారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన చప్పిడి



టి. సుండుపల్లి అక్టోబర్ 30సీమ వార్త మండల పరిధిలోని వశిష్ట స్కూల్ చెందిన చిన్న రెడ్డయ్య రాజు మృతదేహానికి టీడీపీ సీనియర్ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఓబులేసు, టీడీపీ నాయకుడు అరుణ్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రెడ్డయ్య రాజుకు నివాళులర్పించారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి....మీ రుణం తీర్చుకుంటా.

:-7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షిరిన్ తాజ్ దాదు.



సీమవార్త అక్టోబర్ 30సీమవార్త. ఓటు వేయండి.... మీ రుణం తీర్చుకుంటా మమ్ములను ఆశీర్వదించండి.. మీ సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తూ మీ రుణం తీర్చుకుంటామని కౌన్సిలర్ అభ్యర్థి షిరిన్ తాజ్ దాదు పేర్కొన్నారు.శుక్రవారం 7వవార్డులో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి,ప్రజలకు సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయన్నారు. మంత్రి సవిత కృషితో మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు..ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి అక్టోబర్ 30 (సీమ వార్త) యాడికి మండలకేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గండికోట హనీష్ కుమార్ మొదటి పుట్టినరోజు శుభ సందర్భముగా అన్నదానం ఏర్పాటు చేశారు. నగరూరు ప్రాంత వాస్తవ్యులు గండికోట శ్రీరాములు భార్య గంగాదేవి వారి మనవడు హనీష్ కుమార్ హనీష్ తల్లిదండ్రులు రామ్మోహన్ లక్ష్మి అక్కలు దివ్యశ్రీ, మోక్షజ్ఞ అమ్మమ్మ పద్మ తాతయ్య ప్రసాద్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులంతా చాలామంది కలసి అగాపే ఆశ్రమానికి వచ్చి హనీష్ కుమార్ మొదటి పుట్టినరోజును ఘనంగా నిర్వహించి వృద్ధుల మధ్యలో కేక్ కటింగ్ చేయించి, పెద్దలందరి ఆశీర్వాదాలు తీసుకొని, కుటుంబస్తులంతా కలసి భోజనం వారే స్వయంగా సిద్ధం చేసుకుని వచ్చి, వృద్ధులకు నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా ఆ చిన్న బిడ్డకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ చేతులెత్తి దీవించి ,వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఎస్పీ చైర్మన్ అభ్యర్థి కళ్యాణి కాసెట్టికి ప్రచారంలో విశేష స్పందన.

ఏనుగు గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించండి.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్.



ధర్మవరం అక్టోబర్ 30 సీమ వార్త: ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కళ్యాణి కాసెట్టికి మద్దతుగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్, కార్యదర్శి రాంప్రసాద్, ఆంజనేయులు తదితరులు ధర్మవరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, వారిలో ఏకైక మహిళా అభ్యర్థిగా కళ్యాణి కాసెట్టి నిలవడం విశేషమన్నారు. బహుజన సమాజ్ పార్టీ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ, బీసీ చేనేత మహిళకు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిందని తెలిపారు.మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో బీఎస్పీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ధర్మవరం పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. రాబోయే మున్సిపల్ పాలనలో ప్రజల సమస్యల పరిష్కారం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనుగు గుర్తుపై ఓటు వేసి కళ్యాణి కాసెట్టిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా డి.ఎస్.పి చైర్మన్ అభ్యర్థి కా శెట్టి కళ్యాణికి ప్రజల నుండి అశేష స్పందన లభిస్తోందని మహిళా ఓటర్లు నుండి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ధర్మవరం పట్టణంలో బీఎస్పీ చైర్మన్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్న నాయకులు,కార్యకర్తలు, అభిమానులందరికీ జిల్లా అధ్యక్షుడుగా సాకే వినయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

60 అడుగుల బావిలో పడిన ఆవును రక్షించిన అగ్నిమాపక సిబ్బంది.





పావగడ అక్టోబర్ 30 సీమ వార్త.పావగడ: తాలూకాలోని నిడగల్ హోబళీ బర్మయ్యనపాళ్య గ్రామంలో 60 అడుగుల లోతు బావిలో పడిన ఆవును అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం రక్షించారు.సర్వే నం.90/3 లోని వక్క తోటలో ఉన్న 30ఇ30 వెడల్పు, 60 అడుగుల లోతు బావిలో నాగేశ్ అనే రైతు ఆవు పడిందని గ్రామస్థులు సమాచారం ఇచ్చారు.సమాచారం అందిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రం నుంచి ఇన్‌ఛార్జ్ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.తాడులు, హార్నెస్ బెల్ట్ తదితర రక్షణ పరికరాల సహాయంతో 2 గంటల 26 నిమిషాల పాటు శ్రమించి ఆవును సజీవంగా బయటకు తీసి యజమానికి అప్పగించారు.ఈ ఆపరేషన్‌లో ఫైర్‌మెన్ వెంకటేశ్ నాడగౌడ, శశిధర్, డ్రైవర్లు నందన్, దర్శన్ కుమార్, ఈశ్వర్ నాయక్, హరీష్, రాజశేఖర్ పాల్గొన్నారు. ఆవును కాపాడిన సిబ్బందికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

డి.హీరేహాల్‌లో జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

...ఏకగ్రీవంగా మండల కార్యవర్గం ఏర్పాటు.. ఎన్నికకు సహకరించిన రాయదుర్గం జోనల్ నాయకులు



డి.హీరేహాల్, అక్టోబర్ 30 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక నూతన మండల కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయదుర్గం జోనల్ కమిటీ అధ్యక్షుడు ఎం. శివానంద్, ప్రధాన కార్యదర్శి కె. నాగరాజు, గుమ్మగట్ట మండల అధ్యక్షుడు హెచ్ తిప్పేస్వామి పాల్గొని నూతన కమిటీ ఎన్నికకు సహకరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా శేషప్ప, జేవీవీ అధ్యక్షుడిగా ఎల్. శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శిగా జి.ఎస్. అనంతప్ప, కోశాధికారిగా రమేష్, గౌరవ సలహాదారుడిగా కె. నాగరాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అయ్యన్న, తేజస్విని, సహాయ కార్యదర్శులుగా ఎన్. భీమయ్య, ఎమ్. శాంతకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జన విజ్ఞాన వేదిక ఆశయాలకు అనుగుణంగా మండలంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, ప్రజల్లో విజ్ఞాన అవగాహనను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఒకరిపై ఒకరు విమర్శలు తో బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు



టి. సుండుపల్లి అక్టోబర్ 30సీమ వార్త సుండుపల్లి మండల బీజేపీలో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ఎంపీటీసీ ఎన్నికల బీ-ఫారాల పంపిణీ వ్యవహారం పార్టీ నాయకుల మధ్య వివాదానికి దారితీసింది. బీ-ఫారాల పంపిణీలో జాప్యం కారణంగా అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పలువురు నాయకులు ఆరోపించారు. పార్టీ తరపున మధ్యాహ్నం 3 గంటల సమయంలో బీ-ఫారాలు అందజేసినప్పటికీ, అవి అభ్యర్థులకు సాయంత్రం 6 గంటలకు చేరడంతో నామినేషన్ల గడువు ముగిసిపోయిందని, దీంతో అధికారులు వాటిని స్వీకరించలేదని బీజేపీ నాయకులు ప్రెస్‌మీట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం పోరాడుతాం

మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త ఏపీపీటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జీవి నర్సయ్య శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర డిపో కి శుక్రవారం విచ్చేసి శివాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సిసిఎస్ ఎన్నికలు ఆర్టీసీ శ్రేయస్సు కోసం , ఆర్టీసీ మనుగడ కోసం భూమిక పాత్ర వహిస్తాయిని , కావున డిపో కమిటీలు సిసిఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆయా డిపోలో కమిటీ నాయకుల పైన ఉన్నదని సిసిఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు శ్రమించి గెలిపించాలని దశ, నిర్దేశ చేశారు. అదేవిధంగా మడకశిర డిపోలో రామ సుదర్శన్ అను కండక్టర్ ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ విధి విధానాలు నచ్చి ఆయన మడకశిర డిపో కమిటీ నిర్వహిస్తున్న పోరాట ఫలితం వలన శ్రీశైలం సర్వీస్కు మూడు దినాల డ్యూటీ గా శ్రీ సత్య సాయి జిల్లా డిపిటివో ని మెప్పించి ఒప్పించి మూడు మస్టర్లను చేయించారు. అని సుదర్శన్ కొనియాడారు. ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య చేతుల మీదగా ఖయూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ నబి రసూల్ , రాష్ట్ర జోనల్ అధ్యక్ష, కార్యదర్శి పీ య స్ ఖాన్, ఎన్ ఆర్ శేఖర్, శ్రీ సత్య సాయి జిల్లా రీజినల్ అధ్యక్ష కార్యదర్శి జి. వై. పి. రావు, శ్రీనివాసులు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, రీజినల్ ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ , అనంతపురం రీజినల్ సభ్యులు కలప్ప, నాగ శేషు , రవణప్ప , టైగర్ సిద్ధ గంగప్ప , డిపో అధ్యక్షులు జి.ఎండి.రఫీక్ , డిపో కార్యదర్శి పి రంగనాథ్,డిపో కోశాధికారి జయప్రకాష్ నాయుడు ,



డిపో ప్రచార కార్యదర్శి నారాయణస్వామి నాయక్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు నూరుల్లా, కేటి స్వామి, రమేష్, వీకే. మూర్తి, బాలకృష్ణ, పి ఎన్ డి నరసింహప్ప , బి ఈశ్వరప్ప , జి మహిపాల్, జి దాసప్ప, ప్రభాకర్ రెడ్డి, టి రవి, అధిక సంఖ్యలో ఈయూ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

దర్గా వన్నూరు ఉరుసు ఉత్సవాలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరు







భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి -- అధికారులకు ఎమ్మెల్యే సూచన

బొమ్మనహాళ్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలోని దర్గా వన్నూరు గ్రామంలో నిర్వహిస్తున్న దర్గా ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని రాయదుర్గం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దర్గా వన్నూరు స్వామిని ప్రార్థించారు. ఉరుసు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రాకపోకలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్రశాంతంగా దైవదర్శనం చేసుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బొమ్మనహాళ్ మండల ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ఎస్సై నబీ రసూల్ కోరారు. ఉరుసు ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా జరిగేలా పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దర్గా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి,

డి ఎచ్ పి ఎస్ పిలుపు



మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి డి.హెచ్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్. హనుమంతు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని టీడీ పల్లి, ఆమిదాలగొంది గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి గాయత్రి రంగనాథ్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొని, ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు పేర్కొన్నారు.

పి.కొత్తపల్లిలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల జోరుగా విస్తృత ప్రచారం.....

గడపగడపకు వైఎస్ఆర్సిపి నేతలు.... ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి.....

నంబులపూలకుంట: అక్టోబర్ 30 (సీమవార్త): నంబులపూలకుంట మండలంలోని పి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ముసలి రెడ్డి గారి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి ఆవుల హేమలత విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా పి.కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బత్తినిగారిపల్లి, పాపన్నగారిపల్లి, ఎగువతూపల్లి హరిజనవాడ, ఎగువతూపల్లి, దిగువతూపల్లి, పి.కొత్తపల్లి గ్రామాల్లో నాయకులు, అభ్యర్థులు కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. గ్రామాల్లోని ప్రజలతో మమేకమై వారి మద్దతును కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి అనురాధమ్మకు, ఎంపీటీసీ అభ్యర్థి ఆవుల హేమలతకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ముసలి రెడ్డి గారి హరీష్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, తోపురెడ్డి జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశాయి భారతీ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎం. పుల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, స్థానిక నాయకులు కరుణాకరరెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ నాయుడు, రెడ్డప్ప, సోమిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, శేఖర్ నాయుడు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని అభ్యర్థుల తరపున ఓట్లు అభ్యర్థించారు.

ప్రజా గొంతుకకు జాతీయ గుర్తింపు.. ఖాజావలికి జర్నలిస్ట్ పురస్కారం


అక్షరాలతో ప్రజా సమస్యలపై పోరాటం.. గుంతకల్లు జర్నలిస్టుకు జాతీయ స్థాయి గౌరవం

ఎంవీ రావు ఫౌండేషన్ జాతీయ జర్నలిస్ట్ అవార్డు 2026 ప్రదానం



గుంతకల్లు అక్టోబర్ 30 సీమా వార్త గుంతకల్ ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తన వార్తా కథనాల ద్వారా ప్రశ్నిస్తున్న గుంతకల్లుకు చెందిన జర్నలిస్ట్ దూదేకుల ఖాజావలికి అరుదైన గౌరవం దక్కింది. జర్నలిజం రంగంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన ఎంవీ రావు ఫౌండేషన్ జాతీయ జర్నలిస్ట్ అవార్డు--2026కు ఎంపిక చేసి సత్కరించింది. నెల్లూరులోని డాక్టర్ విజయ్ కుమార్ మెమోరియల్ హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.సూర్య వెలుగు పత్రిక చీఫ్ ఎడిటర్గా కొనసాగుతున్న ఖాజావలి, హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కూడా సేవలందిస్తున్నారు. పేదలు, బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక అన్యాయాలు, మానవ హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు తన వార్తల్లో ప్రాధాన్యత ఇస్తున్నారు. జర్నలిజం ద్వారా ప్రజలకు న్యాయం చేకూర్చాలనే లక్ష్యంతో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.పురస్కార ప్రదానోత్సవంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ, సమాజానికి సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. ఖాజావలికి అవార్డు అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఖాజావలి మాట్లాడుతూ, తన కృషిని గుర్తించి జాతీయ పురస్కారానికి ఎంపిక చేసిన ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తన కలం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల కోసం కూడా మరింత అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు.గుంతకల్లు ప్రాంతానికి చెందిన జర్నలిస్టుకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించడం పట్ల జర్నలిస్టులు, వివిధ రంగాల ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ మహేశ్వర్ రెడ్డి, స్టేట్ బ్యూరో యూసుఫ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతి పట్ల సంతాపం



మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం, ఎం. రాయపురం పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ తండ్రి స్వర్గస్తులైన విషయం తెలుసుకుని, వారి నివాసానికి మడకశిర మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎం. తిప్పేస్వామి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మేలవాయి మాజీ సర్పంచ్ రంగనాథ్, గుండుమల నాగేష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆలపనపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ టీచర్ దేవదాస్, బాలు, పంచాయతీరాజ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్‌గా తిరుగుతున్న ఫ్యాన్.. భారీగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



రొద్దం, అక్టోబర్ 30 (సీమవార్త): రొద్దం మండలం రొద్దం గ్రామ పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారం హోరెత్తుతోంది. రొద్దం గ్రామ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హెచ్.నాగేంద్ర, ఎంపీటీసీ అభ్యర్థులు జయశ్రీ (వార్డు-2), శేషు (వార్డు-1) గడపగడపా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుకు మీ పవిత్రమైన ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు తెలుపుతూ.....ప్రచారంలో దూసుకెళ్తూన్న టీడీపీ అభ్యర్థులు.

:-జడ్పీటీసీ అభ్యర్థి యశోదకేశవయ్య,

ఎంపీటీసీ అభ్యర్థి బోయ ఆదిశేషు.



పెనుకొండ అక్టోబర్ 30సీమవార్త. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను తెలియ జేస్తూ....తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తు న్న జడ్పీటీసీ అభ్యర్థిని యశోద కేశవయ్య, ఎంపీటీసీ అభ్యర్థి బోయ ఆదిశేషు లు ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.శుక్రవారం వెంటగిరి పాళ్యం, మక్కాజీపల్లి తాండ ఓటర్లతో మమేక మౌతూ ముందుకు సాగుతున్నారు.అభివృద్ధే లక్ష్యం గా ప్రజలను కలుస్తూ తన అభ్యర్థిత్వాన్ని తెలియజేస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల సమస్య ల పరిస్కారానికి కృషి చేయానే సంకల్పంతో మంత్రి సవిత చొరవ తో ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.జడ్పీ నిధులతో గ్రామాల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రోడ్ల సమస్య లను గుర్తించామని,అవసరమైన ప్రాంతాల్లో నూతన రహదారుల నిర్మిణానికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు.గ్రామాలలో ప్రజల అవసరాలను గుర్తించి డ్రైనేజీలు, రహదారులు,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తామన్నారు.ప్రజల నుంచి వచ్చే సమస్య లు స్వీకరించి మంత్రి సవిత దృష్టి కి తీసుకెళ్లి మంత్రి చోరవతో సమస్య లు పరిష్కారించేందుకు వారు కృషి చేస్తానన్నారు.పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు.టిడిపి తో చాల అనుబంధం ఉందని అయితే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో ముందుకు సాగుతున్నామన్నారు.టీడీపీ తరుపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన మంత్రి సవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతు, వారి దీవెనలతో గెలిచి గ్రామాలను అభివృద్ధి లోకి తెస్తామన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని సమస్యల పరిష్కార దిశగా పని చేస్తాము కావున సైకిల్ గుర్తు కు ఓటువేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

తలకిందులుగా తపస్సు చేసిన అభివృద్ధిని అడ్డుకోలేరు

- జగన్, అవినాష్ రెడ్డి లపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలు



పులివెందుల అక్టోబర్ 30 (సీమ వార్త): తలకిందులుగా తపస్సు చేసిన వైసీపీ అధినేత జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిల తరం కాదని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పులివెందుల పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అంతటా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంటే జగన్, అవినాష్ రెడ్డిలు ఓర్వలేకున్నారన్నారు. స్థానిక ఎన్నికలలో అల్లలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పులివెందుల టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సందర్భంగా కత్తులు కటార్లు కర్రలతో రౌడీ మూకలను వెంటేసుకుని వెళ్లి ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఒక దశలో పోలీసులపై దాడికి కూడా గుర్తించారన్నారు. ఈ దశలోనే వాళ్ళ ఆత్మ రక్షణ కోసం రబ్బరు బుల్లెట్లు ప్రయోగించాల్సి వచ్చింది అన్నారు. 2024 ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవికి, అలాగే ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డికి పులివెందుల ప్రాంతం నుంచి 27 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఈ ఓట్ల శాతాన్ని మరింత పెంచేందుకు తాము పులివెందుల నియోజకవర్గం లో పర్యటిస్తున్నామన్నారు. కానీ జగన్ అవినాష్ రెడ్డి ఇద్దరూ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని వెల్లడించారు. రాయలసీమ ఆర్టికల్చర్ హాబ్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 45 కోట్లు మంజూరు చేసింది అన్నారు. విషయం కూడా తెలుసుకోకుండా అవినాష్ రెడ్డి మూర్ఖత్వంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. వికసి త్ భారత్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇవేవీ తెలుసుకోకుండా అవినాష్ రెడ్డి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం తమపై నిందలు మోపడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు

దేవగానపల్లిలో ఇంటింటికి టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని తమ్మడేపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1అభ్యర్థిని త్రివేణి సిద్దేశ్వర శుక్రవారం దేవదానపల్లిగ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని గెలుపే లక్ష్యంగా నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు, మరియు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, యువ నాయకుడు తమ్మడేపల్లి హనుమంతరాయ, మాజీ ఎంపీటీసీ లింగరాజు, హనుమంతరాయ ఈరలింగప్ప తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీటీసీలను జడ్పిటిసి గెలిపించండి

గ్రామాల అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని కూటమి అభ్యర్థుల ప్రచారం

బొమ్మనహాళ్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలోని ఉప్పరహాళ్, నేమకల్లు, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కురువల్లి, గోవిందవాడ గ్రామాల్లో టీడీపీ కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి హామీలు ఇచ్చే నాయకుల కంటే నిత్యం ప్రజల మధ్య ఉంటూ, గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గుర్తించి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు.రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును సైకిల్ గుర్తుపై వినియోగించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం పోరాడుతాం



మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త ఏపీపీటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జీవి నర్సయ్య శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర డిపో కి శుక్రవారం విచ్చేసి శివాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సిసిఎస్ ఎన్నికలు ఆర్టీసీ శ్రేయస్సు కోసం , ఆర్టీసీ మనుగడ కోసం భూమిక పాత్ర వహిస్తాయిని , కావున డిపో కమిటీలు సిసిఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆయా డిపోలో కమిటీ నాయకుల పైన ఉన్నదని సిసిఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు శ్రమించి గెలిపించాలని దశ, నిర్దేశ చేశారు. అదేవిధంగా మడకశిర డిపోలో రామ సుదర్శన్ అను కండక్టర్ ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ విధి విధానాలు నచ్చి ఆయన మడకశిర డిపో కమిటీ నిర్వహిస్తున్న పోరాట ఫలితం వలన శ్రీశైలం సర్వీస్కు మూడు దినాల డ్యూటీ గా శ్రీ సత్య సాయి జిల్లా డిపిటివో ని మెప్పించి ఒప్పించి మూడు మస్టర్లను చేయించారు. అని సుదర్శన్ కొనియాడారు. ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య చేతుల మీదగా ఖయూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ నబి రసూల్ , రాష్ట్ర జోనల్ అధ్యక్ష, కార్యదర్శి పీ య స్ ఖాన్, ఎన్ ఆర్ శేఖర్, శ్రీ సత్య సాయి జిల్లా రీజినల్ అధ్యక్ష కార్యదర్శి జి. వై. పి. రావు, శ్రీనివాసులు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, రీజినల్ ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ , అనంతపురం రీజినల్ సభ్యులు కలప్ప, నాగ శేషు , రవణప్ప , టైగర్ సిద్ధ గంగప్ప , డిపో అధ్యక్షులు జి.ఎండి.రఫీక్ , డిపో కార్యదర్శి పి రంగనాథ్,డిపో కోశాధికారి జయప్రకాష్ నాయుడు , డిపో ప్రచార కార్యదర్శి నారాయణస్వామి నాయక్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు నూరుల్లా, కేటి స్వామి, రమేష్, వీకే. మూర్తి, బాలకృష్ణ, పి ఎన్ డి నరసింహప్ప , బి ఈశ్వరప్ప , జి మహిపాల్, జి దాసప్ప, ప్రభాకర్ రెడ్డి, టి రవి, అధిక సంఖ్యలో ఈయూ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం పోరాడుతాం

మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త ఏపీపీటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జీవి నర్సయ్య శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర డిపో కి శుక్రవారం విచ్చేసి శివాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సిసిఎస్ ఎన్నికలు ఆర్టీసీ శ్రేయస్సు కోసం , ఆర్టీసీ మనుగడ కోసం భూమిక పాత్ర వహిస్తాయిని , కావున డిపో కమిటీలు సిసిఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆయా డిపోలో కమిటీ నాయకుల పైన ఉన్నదని సిసిఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు శ్రమించి గెలిపించాలని దశ, నిర్దేశ చేశారు. అదేవిధంగా మడకశిర డిపోలో రామ సుదర్శన్ అను కండక్టర్ ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ విధి విధానాలు నచ్చి ఆయన మడకశిర డిపో కమిటీ నిర్వహిస్తున్న పోరాట ఫలితం వలన శ్రీశైలం సర్వీస్కు మూడు దినాల డ్యూటీ గా శ్రీ సత్య సాయి జిల్లా డిపిటివో ని మెప్పించి ఒప్పించి మూడు మస్టర్లను చేయించారు. అని సుదర్శన్ కొనియాడారు. ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య చేతుల మీదగా ఖయూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ నబి రసూల్ , రాష్ట్ర జోనల్ అధ్యక్ష, కార్యదర్శి పీ య స్ ఖాన్, ఎన్ ఆర్ శేఖర్, శ్రీ సత్య సాయి జిల్లా రీజినల్ అధ్యక్ష కార్యదర్శి జి. వై. పి. రావు, శ్రీనివాసులు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, రీజినల్ ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ , అనంతపురం రీజినల్ సభ్యులు కలప్ప, నాగ శేషు , రవణప్ప , టైగర్ సిద్ధ గంగప్ప , డిపో అధ్యక్షులు జి.ఎండి.రఫీక్ , డిపో కార్యదర్శి పి రంగనాథ్,డిపో కోశాధికారి జయప్రకాష్ నాయుడు , డిపో ప్రచార కార్యదర్శి నారాయణస్వామి నాయక్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు నూరుల్లా, కేటి స్వామి, రమేష్, వీకే. మూర్తి, బాలకృష్ణ, పి ఎన్ డి నరసింహప్ప , బి ఈశ్వరప్ప , జి మహిపాల్, జి దాసప్ప, ప్రభాకర్ రెడ్డి, టి రవి, అధిక సంఖ్యలో ఈయూ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 30, (సీమవార్త): ఓటు హక్కు పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించినట్లు ఏపీసీసీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాషా తెలిపారు. ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ బెల్లయ్య నాయక్ తేజావత్‌తో కలిసి కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో పర్యటించి కాంగ్రెస్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఓట్ల చోరీ ఆరోపణలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలో రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించనున్న కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఓటు హక్కు ద్వారానే ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఉంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని అన్నారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో దొంగ ఓట్ల ద్వారా చంద్రబాబు నాయుడు విజయం సాధించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల మధ్య సుమారు 12 శాతం పోలింగ్ నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని, దీనిపై ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందన కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరు జిల్లాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతను అప్పగించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి ఇర్ఫాన్ భాషా కృతజ్ఞతలు తెలిపారు.

మల్లినమడుగు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ముమ్మర ప్రచారం..



మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండలం మల్లినమడుగు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ తరుపున పోటి చేస్తున్న రోళ్ల జడ్పీటీసీ అభ్యర్థి బి. శ్రావణి, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీరంగప్ప ల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ స్థానిక నాయకులు టీడీపీ అభ్యర్థులతో కలిసి ఇంటింటికి వెళ్లి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. యస్. గురుమూర్తి విస్తృతంగా ప్రచారం చేశారు. గత 28 నెలల కూటమి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, గ్రామాలలో అభివృద్ధి పనులు కొనసాగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, టీడీపీ అభ్యర్థుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త పెన్షన్లు, కొత్త పక్కా గృహాలు మంజూరు కావాలంటే, సైకిలు గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థి శ్రావణి, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీరంగప్ప లను మంచి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో టీడీపీ అభ్యర్థులతో పాటు, నాయకులు బాలరాజు, చిక్కన్న, గ్రామకమిటీ అధ్యక్షులు ఎం. శ్రీరంగప్ప, నాగరాజు, ఎం జి రంగనాథ్, జలీల్ సాబ్, ఇ.యం. నాగరాజు, యంజారప్ప, నారాయణప్ప, సురేష్, ఈరన్న, వందలాదిమంది కార్యకర్తలు,పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 111 ఓట్లు నమోదు.....



గాండ్లపెంట అక్టోబర్ 30 సీమవార్త.... మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో తొలిరోజు 111 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి మోహన్ రామ్ తెలిపారు. ఏడు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి కటారుపల్లిలో 35, గాండ్లపెంటలో 31, వేపరాలలో 15, చామలగొందిలో 12, గొడ్డు వెలగలలో 12, మల్లమీదపల్లిలో 2, సోమయాజులపల్లిలో 4 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు నవంబర్ 1న కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, సాదిక్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న 11 మంది ఉద్యోగులు



బొమ్మనహాళ్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 11 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి విజయభాస్కర్ పర్యవేక్షించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

విధులకు ఆలస్యమైతే వేతనాలపై ప్రభావం.. ముఖ హాజరుతోనే జీతాలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 30, (సీమవార్త): ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, నగరదీపిక, సులభ్ కాంప్లెక్స్, అపకాస్ సిబ్బందికి నవంబర్ 1 నుంచి ముఖ హాజరు విధానాన్ని తప్పనిసరి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్న సిబ్బంది విధులకు హాజరైనప్పుడు ముఖ గుర్తింపు ద్వారా తప్పనిసరిగా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఈ హాజరు ఆధారంగానే జీతాలు చెల్లించే విధానం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సిబ్బందిలో సమయపాలన, బాధ్యత పెంపొందించడంతో పాటు పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ విధానం లక్ష్యమని కమిషనర్ స్పష్టం చేశారు.

బ్రహ్మసముద్రంలో వైసిపి విస్తృత ప్రచారం



సోమందేపల్లి అక్టోబర్ 30 సీమ వార్త మండల కేంద్రంలోని బ్రహ్మసముద్రం, మేకలపల్లి గ్రామాలలో వైసీపీ శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వైసిపి ఎంపిటిసి అభ్యర్థి ఉప్పర రాజు వైసీపీ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. జడ్పిటిసి అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు తోపాటు ఎంపీటీసీలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్లకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చేసిన అరాచకాలు గురించి వివరించారు. ప్రచారంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగాఇంటింటికి టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని తమ్మడేపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1అభ్యర్థిని త్రివేణి సిద్దేశ్వర శుక్రవారం దేవదానపల్లిగ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని గెలుపే లక్ష్యంగా నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు, మరియు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, యువ నాయకుడు తమ్మడేపల్లి హనుమంతరాయ, మాజీ ఎంపీటీసీ లింగరాజు, హనుమంతరాయ ఈరలింగప్ప తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

వైసిపి ఎంపిటిసి అభ్యర్థి ఇంటింటి ప్రచారం

ప్రజలకు నిత్యము అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోండి



యాడికి అక్టోబర్ 30 (సీమ వార్త) యాడికి ఐదో నంబరు ఎంపిటిసి వైసిపి అభ్యర్థి పటాన్ రజియా టీచర్ కాలనీ గుత్తి రోడ్డు హాస్పిటల్ కాలనీలో ప్రచారం ఆమె భర్త పటాన్ ఫారుక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి సంక్షేమాలను గుర్తు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు పఠాన్ రజియాకి కేటాయించిన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారంలో భాగంగా పటాన్ ఫారూఖ్ మాట్లాడుతూ కాలనీలోని ఉన్నటువంటి సమస్యలపై దృష్టి ఉంచి అభివృద్ధికి తన ప్రాధాన్యత ఉంటుందని గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో డిప్పుల శంకర సుబ్బరాయుడు పవన్ రవి రమీజా అనిత వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపీటీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి



మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండలం హట్టేబెట, ఎంపీటీసీగా పోటీ చేస్తున్న చైత్ర శ్రీనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్ కోరారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలంలో ఆయన పర్యటించి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులకు జడ్పిటిసి అభ్యర్థిని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలను అదేవిధంగా జడ్పిటిసి శ్రావణిని మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేసి కూటమి ప్రభుత్వంలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి చైత్ర శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ భరత్, సీనియర్ టీడీపీ నాయకుడు రవికుమార్ తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ లో ఓటు వేసుకున్న ఉద్యోగులు



మడకశిర అక్టోబర్ 30 సీమ స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమంలో భాగంగా 2026 ఎంపీటీసీ, జడ్పిటిసి ,రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మడకశిర మండలం నందు శుక్రవారం 30-10-2026వ తేదీ జరిగిన పోస్టల్ బ్యాలెట్ లయందు 84 మంది వారి యొక్క పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవడం జరిగింది అని రిటర్నింగ్ అధికారి ప్రసాద్ రావు, వీఆర్వో సోనియా బాయ్ తెలిపారు.

నల్లూరు, చిన్నమంతూరులో హోరెత్తుతున్న వైఎస్సార్సీపీ ప్రచారం

గడపగడపకు వెళ్లి ఓటర్లతో మమేకమైన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు

రొద్దం, అక్టోబర్ 30 (సీమవార్త): రొద్దం మండలం చిన్నమంతూరు, నల్లూరు గ్రామ పంచాయతీల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హెచ్.నాగేంద్ర, ఎంపీటీసీ అభ్యర్థి పి.చిరంజీవి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా సాగిన భారీ ర్యాలీ..

బహిరంగ సభలో దుమ్మురేపిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర అక్టోబర్ 30 సీమ వార్త పట్టణంలో కూటమి పార్టీ జనసేన జోరు.. అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అభ్యర్థి గుండుమల శారద ప్రచారం ముమ్మరం చేశారు. పట్టణములో సుమారు 6,000 మందికి పైగా కూటమి కార్యకర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మున్సిపల్ జనసేన అభ్యర్థి గుండుమల శారద గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు శ్రేణులు కదంతొక్కాయి. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం అపూర్వ స్పందన మధ్య దిగ్విజయంగా ముగిసింది. భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ. ఈ కార్యక్రమం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి మహాత్మా గాంధీ, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల వరకు సుందరమైన మరియు భారీ ర్యాలీతో ప్రారంభమైంది. అనంతరం పైబస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు పాల్గొని ప్రసంగించారు. సుమారు 6,000 మందికి పైగా కూటమి కార్యకర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రముఖుల హాజరు ఈ ప్రచార రథయాత్రకు మరియు బహిరంగ సభకు.. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.వీరితో పాటు 23 మంది కౌన్సిలర్ అభ్యర్థులు, పరిశీలకులు (అబ్జర్వర్) డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, యనమల సుధాకర్ , పట్టణ, రూరల్ కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు మరియు కూటమి కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ప్రసంగంలోని ముఖ్యాంశాలు: సభలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారి రాజకీయ విమర్శలను ధీటుగా తిప్పికొట్టారు. అన్నదాత సుఖీభవ అమలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతన్నలకు అందుతున్న లబ్ధిని



ఆయన వివరించారు. మడకశిర సమగ్ర అభివృద్ధి: మడకశిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ ప్రగతిపథంలో నడిపిస్తామని, ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. కూటమి విజయమే లక్ష్యం: మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి గుండుమల శారదను భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని.....ఇంటింటా ప్రచారం.

:-ఎంపీటీసీ అభ్యర్థి బోయ రామకృష్ణ.

పెనుకొండ అక్టోబర్ 30 సీమవార్త .ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రధాన లక్ష్యం మని ఎంపీటీసీ బోయ రామకృష్ణ అన్నారు.ఎన్నికల ప్రచారంలో దూసుకెళు న్నారు. దుద్దేబండ లో ఓటర్లను కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి స్తున్నారు.గత వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి,అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా ఫించన్లు, అన్నాక్యాటిన్ లు వంటి సంక్షేమ పథకాలు ఓటర్లకు గుర్తుచేస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు,వార్డు ను అభివృద్ధి బాటలోకి తీసుకొస్తానని ఓటర్లకు వివరించారు.డ్రైనేజీలు,కాలువ సమస్య లు, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.పారిశుధ్య నిర్వహనకు ప్రత్యేక శ్రద్ధ వహించి .వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తానని తెలియజేశారు.ప్రజలతో మమేకమై గ్రామాల్లో ఓటర్లను కలుస్తూ ఇంటింటా తమ అభ్యర్థిత్వాన్ని వివరిస్తూ ముందుకు కదులు తున్నారు.గ్రా మంలో సమస్య లు వింటూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

చిట్నడుకు గ్రామంలో వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి విస్తృత పర్యటన



అమరాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త మండలంలోనిచిట్నడుకు, హలుకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ ఎంపీటీసీఅభ్యర్థి-2 రాజేష్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. అమరాపురం జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు, హలుకూరు--2 ఎంపీటీసీ అభ్యర్థి రాజేష్ తో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు మాజీ డీలర్ శివ,మను, నాగరాజు, తిప్పేస్వామి లతోపాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

ముగిసిన మున్సిపల్ పోరు ప్రచారం.. నాయకుల ప్రచారాలతో దద్దరిల్లిన ధర్మవరం

అక్టోబర్ 30 వ తేది శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి మూగబోయిన మైకులు

నవంబర్ 1వ తేదీన పోలింగ్

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి





ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 సీమ వార్త : ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల ప్రచార పర్వం నిన్న శుక్రవారం సాయంత్రానికి ముగిసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అక్టోబర్ 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు బహిరంగ ప్రచారానికి తెరపడింది. దీంతో గత కొన్ని రోజులుగా పట్టణ వీధుల్లో హోరెత్తిన మైకులు, అభ్యర్థుల ర్యాలీలు, మైకు శబ్దాలు ఒక్కసారిగా మూగబోయాయి. ముగింపు సమయం దగ్గర పడటంతో అభ్యర్థులు, ప్రధాన రాజకీయ పార్టీల నేతలు చివరి నిమిషం వరకు ముమ్మరంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్లు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతరం నిఘు ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం, నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు. ఓటర్లందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా పోలీస్ లు,ఎన్నికల అధికారులు పనుల్లో నిగ్నమయ్యారు.

మల్లాపల్లిలో టిడిపి అభ్యర్థి....భారతి గెలుపు కోసం వెంట నడిచిన జనం.

..... అభ్యర్థి భర్త పెయ్యాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం.

.... పాల్గొన్న జనసేన జడ్పిటిసి అభ్యర్థి దాసరి సునేత్ర యాదవ్.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త ప్రస్తుతం జరుగుతున్న మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తేనే గ్రామాలు పచ్చని అభివృద్ధి చెందుతాయని మల్లాపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి భారతి ప్రజలకు సూచించారు.మల్లాపల్లి ఎంపీటీసీ అభ్యర్థి భారతి భర్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపల్లి పంచాయతీ కేంద్రంలో శుక్రవారం పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రచారంలో జనసేన పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి దాసరి సునేత్ర, అనిల్ కుమార్ యాదవ్ లు సైతం పాల్గొని గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ ప్రచారంలో స్థానిక పార్టీ నాయకులు మల్లాపల్లి మహమ్మద్,ఫిరోజ్, నరేష్ యాదవ్, గంగిరెడ్డి, గంగిరెడ్డి యాదవ్,కలగేరి గంగిరెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజు యాదవ్, లక్ష్మీనరసప్ప యాదవ్, మాజీ సర్పంచు అమ్మిభాయ్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థికి గాజు గ్లాసుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపల్లి గ్రామంలో స్థానిక ప్రజలు టిడిపి అభ్యర్థి భారతీతోపాటు భర్త వెంకటరెడ్డికి పూలమాలలు ఘనంగా సత్కరిస్తూ వారి మద్దతు తెలుపుతూ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలం బాట పట్టిన వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులు



అమరాపురం అక్టోబర్ 30 సీమ వార్త హేమావతి గ్రామ పంచాయతీ కెంపకనహట్టి, గొల్లమారనపల్లి, వడ్డెర హట్టి, గ్రామాల్లో హేమావతి పంచాయితీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు శ్రీనివాస్,నంజుండ ఉమాదేవి, తరుపున ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని స్థానిక వైకాపా నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వైకాపా అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అని వచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైనట్లు ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి సాధించాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జెడ్పిటిసి అభ్యర్థిగా హలుకూరు కాంత రాజు వైకాపా పార్టీ తరపున పోటీ చేసినట్లు వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఈరన్న, మాజీ డీలర్ రంగనాథ్, రాజగోపాల్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో కోరమండల్ ఇంటర్నేషనల్ ఎరువుల షాప్ ప్రారంభం



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త మండలంలోని రైతులకు అధునాతన ఎరువులను అందుబాటులోకి తీసుకురావడా నికి మండల కేంద్రమైన అమరాపురం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోనీ రిటైర్డ్ విద్యుత్తు అధికారి లక్ష్మణ దాస్ ఏంటి సమీపంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మోనో గ్రోమోర్ సేంద్రియ , రసాయనిక ఎరువుల దుకాణాన్ని శుక్రవారం జెడ్ ఎం రఫీ, రాక్ వెంకటేష్, ఏ ఎం ఎం భాను ప్రకాష్, స్థానిక యువ నాయకుడు పి ఎం సి కోళ్ల ఫారం హోల్సేల్ డీలర్ చంద్రశేఖర్, రవీంద్ర తదితరులు రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ సాయి కిరణ్, ఎఫ్ఎసి క్రాంతి కుమార్, శివారెడ్డి తదితరుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించి షాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్ ఎం రఫీ, మేనేజర్ సాయి కిరణ్ లు మాట్లాడుతూ రైతులకు మనో గ్రోమోర్ కంపెనీ ద్వారా ఆధునిక సాంకేతిక తో కూడిన ఎరువులను వేరుశెనగ, మొక్కజొన్న, వక్క, దానిమ్మ, కూరగాయలు తదితర అనేక పంటలకు మంచి దిగుబడి వచ్చే విధంగా అందజేయడంతో పాటు పంటల పట్ల రైతులకు తగు సూచనలు సలహాలు కూడా అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా యువరైతు నాయకుడు చిత్ర శేఖర్ యాదవ్ ప్రారంభం సందర్భంగా జెడ్ ఎం తో పాటు స్థానిక నాయకుడు పీఎం చంద్రశేఖర్ సమక్షంలో శాలువాతో సన్మానం చేశారు

ఒక్క అవకాశం ఇవ్వండి.... అభివృద్ధి చేసి చూపిస్తా.

:-జనసేన అభ్యర్థి లోకేష్

పెనుకొండ అక్టోబర్ 30 సీమవార్త. మీ బిడ్డ గా ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వండి 2వ వార్డు రూపు రేఖలు మార్చుతానని జనసేన అభ్యర్థి లోకేష్ అన్నారు. శుక్రవారం వెంకటరెడ్డి పల్లిలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్త అని మీ బిడ్డగా ఆశీర్వదించాలన్నారు. తనను గెలిపిస్తే 2వ వార్డ్ ను సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రచారంలో తనకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఓటర్లు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారంతో టికెట్ లభించినదన్నారు.

కమలం కు ఓటేద్దాం... అభివృద్ధికి బాటలు వేద్దాం.

.... రాజీవ్ కాలనీలో ప్రచారం నిర్వహించిన....బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి మేదర శ్రీనివాసులు.

.... పాల్గొన్న ఎన్నికల పరిశీలపలు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త. గోరంట్ల పట్టణంలోని నాలుగవ ఎంపీటీసీ అభ్యర్థి మేదర శ్రీనివాసులు కమలం గుర్తుకు ఓటు వేయాలని రాజీవ్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని వేయించాలని ఓటర్లను జెడ్పిటిసి గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని అడగడం జరిగింది స్థానిక నాయకులు తెలుగుదేశం నాయకులు ఈడిగ మల్లికార్జున, మైనార్టీ నాయకులు సద్దాం, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, నాల్గవ బ్లాకు ఇంచార్జ్ నిమ్మల శ్రీధర్, ఇంచార్జ్ ఉమర్ ఖాన్ , పసుపులేటి శ్రీనివాసులు, సిక్స్ మాన్ కమిటీ గిరిధర్ గౌడ్, అజమతుల్లా , ఉమా శంకర్, వాల్మీకి సోము, మునిస్వామి, శంకర, బిజెపి నాయకులు శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర, ఎస్సీ మోర్చా నరసింహులు, వెంకటాచలం షబ్బీర్, నాగరాజు యాదవ్, నరేష్ రామాంజనమ్మ, లక్ష్మీదేవి ముంతాజ్, పార్వతి బాయ్,శాంతమ్మ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

బైక్ ర్యాలీ ద్వారా కూటమి ఎంపిటిసి-2అభ్యర్థి వనజ శివశంకర్ ప్రచారం



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని హేమావతి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-2 అభ్యర్థిని వనజా శివశంకర్ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని బైక్ ర్యాలీ ద్వారా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వనజా శివశంకర్ ఓటర్లను అభ్యర్థించారు. తనకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ల ద్వారానే సాధ్యమన్నారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ధయానంద్, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, మాజీ ఎంపిటిసి శివకుమార్, డీలర్ కృష్ణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తు కు ఓటేయండి.....అత్యధిక మెజార్టీ గెలిపించండి.

:-అభివృద్ధి ని చూసి ఓటేయండి.

:-21వార్డు అభ్యర్థి

:-దారపనేని రామలింగ.



పెనుకొండ అక్టోబర్ 30సీమవార్త. సైకిల్ గుర్తు కు ఓటువేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని 21వవార్డు అభ్యర్థి దారపనేని రామలింగ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 21వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు.కార్య కర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో ప్రవేశ పెట్టిన పథకాలు,మున్సిపాలటీలో మంత్రి సవితమ్మ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. మంత్రి సవితమ్మ సహకారం తో రూ.751 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరగాయన్నారు. నన్ను గెలిపిస్తే 21వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. డ్రైనేజీ, రోడ్లు, ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి చారిస్తానన్నారు. మీనమ్మకాన్ని వమ్ము చేయనని, వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన తపనన్నారు.కావున సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలన్నారు.

పొగాకు వాడకంతో అనారోగ్య సమస్యలు.. ప్రజలకు వైద్యుల అవగాహన

కృష్ణాపురం గ్రామంలో సంచార వైద్యశాల శిబిరం



బొమ్మనహాళ్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలం శ్రీధరగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో డాక్టర్ కుమార్ రాజా ఆధ్వర్యంలో సంచార వైద్యశాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలు, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.డాక్టర్ కుమార్ రాజా మాట్లాడుతూ పొగాకు రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. పాన్, గుట్కా, బీడీ, సిగరెట్, పొగాకు ఉత్పత్తులతో పాటు మత్తు పానీయాలను అధికంగా తీసుకోవడం వల్ల పక్షవాతం, గుండెపోటు వంటి ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఇటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే తీపి పదార్థాలు, నూనెలో వేయించిన ఆహార పదార్థాలు, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. ప్రతిరోజూ కొద్దిపాటి శారీరక వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.గ్రామాలకు సంచార వైద్యశాల వాహనం వచ్చినప్పుడు 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యుల సలహా మేరకు మందులు వాడటం ద్వారా పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు సంచార వైద్యశాల అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ రాజా, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, సంచార వైద్యశాల సిబ్బంది ఫక్రుద్దీన్, నాగేష్, ఆశా కార్యకర్తలు గంగమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బూదిలిలో కూటమి నేతల ఇంటింటి ప్రచారం.

.... టిడిపి ఎంపిటిసి అభ్యర్థి శ్రావణి ప్రచారంలో స్థానిక ఎన్నికల పరిశీలకులు నాగే నాయక్.

.... పాల్గొన్న ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త కూటమి నాయకుల ఆధ్వర్యంలో బూదిలి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రావణి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల పరిశీలకులు నాగే నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్ ఆ ప్రచారంలో పాలుపంచుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని ఓటు కోసం వారి సీటు కోసం ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ మండల జడ్పిటిసి సునేత్ర ఈ ప్రచారంలో పాల్గొని గాజు గ్లాస్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు,గంధం బాలాజీ, ఈడిగ రవి, రామచంద్ర, ఈడిగ కుమార్, ఈడిగ మంజునాథ్,

బూదిలి లో..."పంకా" నేతల పక్కా ప్రచారం.

.... బూదిలి వైసీపీ ఎంపీటీసీ నాగజ్యోతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.

.... పాల్గొన్న బూదిలి దేశాయి శ్రీనివాస్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి టీం.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త గోరంట్ల మండలంలోని బూదిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం బూదిలి దేశాయ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి వీధి తిరుగుతూ ఇంటి ఇంటికి వెళుతూ వైసిపి అభ్యర్థి నాగజ్యోతి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి తోపాటు దేశాయి శ్రీనివాస్ రెడ్డి దేశాయి రవిశంకర్ రెడ్డి లు ప్రజలను కోరారు. వైసిపి అభ్యర్థి గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందిందని రాజన్న రాజ్యం రావాలంటే క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టం కావాలని అందుకోసం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ రామాంజనేయులు, కార్తీక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుడిసె వెంకటరాముడు, శివారెడ్డి సోమశేఖర్ రెడ్డి, గంధం సంతోష్ కుమార్, మంజునాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ కాలనీ జనం అలివేలమ్మ వెంట పయనం.

.... ఇంటింటి ప్రచారంలో టిడిపి ఎంపీటీసీ జాల అలివేలమ్మ మద్దతుగా కూటమినేతలు ప్రజలు.

.... పాల్గొన్న స్థానిక ఎన్నికల పరిశీలకురాలు, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త మేము తెలుగుదేశం పార్టీ అభిమానులమే మాజీ సైకిల్ ప్రయాణమే నందు తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రచారానికి వచ్చిన జాల అలివేలమ్మకు మద్దతుగా నిలిచారు రాజీవ్ కాలనీ ప్రాంతవాసులు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రాజీవ్ కాలనీలో శుక్రవారం అభ్యర్థి అలివేలమ్మ భర్త అంగడి శంకర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ఎన్నికల పరిశీలకులుగా ఉన్న దేవరకొండ ఉమా శంకర్, మేకల జయరాం లు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఇంటింటికి పార్టీ కరపత్రాలు పంచుతూ బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో రాణించాలన్న మారుమూల ప్రాంతాలు సైతం అభివృద్ధి చెందాలన్న కూటమి నాయకుల గెలుపుతోనే సాధ్యమవుతుందని పరిశీల కురాలు నిర్మల విద్యాధరణి ప్రజలకు సూచించారు. టిడిపి అభ్యర్థి అలివేలమ్మ కు రాజీవ్ కాలనీ ప్రాంతంలో విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో డీలర్ రమేష్, కసిరెడ్డిపల్లి శంకర, డీలర్ మల్లేష్, డీలర్ త్యాగరాజు, నరసింహులు, కడప రామాంజి, తిప్పరాసు పల్లి రాజా, నిమ్మల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో... ఇంటింటి ప్రచారం.

.... సైకిల్ కు గ్లాస్ కు ఓటేద్దాం... అభివృద్ధికి బాటలు వేసుకుందాం.

..... జిల్లా, మండల పరిషత్ అభ్యర్థుల గెలుపుకై... ఇంటింటి ప్రచారంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త గోరంట్ల మండలంలోని కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వానవోలు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ , ఎంపీటీసీ అభ్యర్థి ఆదినారాయణ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అదేవిధంగా జడ్పీటీసి అభ్యర్థి సునేత్ర యాదవ్ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మీ అమూల్యమైన సైకిల్ గుర్తుకు మరియు గాజు గ్లాస్ గుర్తుకు మీ ఓటు వేసి వేయించి అఖండ మైజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత నాయుడు, కమలాకర్ రాయల్, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పరమశివుడికి రాచమల్లు అభిషేకం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 30, (సీమవార్త): పట్టణంలోని రామేశ్వరం ప్రాంతంలో వెలసిన శ్రీ కాశీ హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని పరమశివుడికి భక్తిశ్రద్ధలతో అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రాచమల్లు వెంట వచ్చిన వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సైతం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా, నాయకులు, కార్యకర్తలు వాటిని స్వీకరించారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

ముగిసిన మున్సిపల్ పోరు ప్రచారం..

ప్రచారాలతో దద్దరిల్లిన ధర్మవరం

నేటి సాయంత్రం 5 గంటల నుండి మూగబోయిన మైకులు

ఎల్లుండి (నవంబర్ 1) పోలింగ్

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 సీమ వార్త

సాయంకాలం: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల ప్రచార పర్వం నేటితో ముగిసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటలకు బహిరంగ ప్రచారానికి తెరపడింది. దీంతో గత కొన్ని రోజులుగా పట్టణ వీధుల్లో హోరెత్తిన మైకులు, అభ్యర్థుల ర్యాలీలు, మైకు శబ్దాలు ఒక్కసారిగా మూగబోయాయి. ముగింపు సమయం దగ్గర పడటంతో అభ్యర్థులు, ప్రధాన రాజకీయ పార్టీల నేతలు చివరి నిమిషం వరకు ముమ్మరంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్లు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం, నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు. ఓటర్లందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా పోలీస్ లు,ఎన్నికల అధికారులు పనుల్లో నిగ్నమయ్యారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

138 ఓట్ల పోలింగ్



ఓబులదేవరచెరువు (అక్టోబర్30)సీమవార్త

సాయంకాలం: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఎన్నికల ఆర్వో రాజేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున రెడ్డి ఓటింగ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 09:00 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 05:00 గంటలకు ముగిసింది. పోలింగ్ అయ్యాయి. ఉదయమే ఎన్నికల పోలింగ్ బూత్ కు చేరుకున్న పలువురు ఉద్యోగులు ఓటు వేసేందుకు బారులు తీరారు. మొత్తం 138 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం సాయంత్రం బ్యాలెట్ బాక్సును పోలీస్ స్టేషన్ కు తరలించి భద్రపరిచారు.

ఆదరించండి-అభివృద్ధి చేస్తా

వార్డు సమస్యలు సమస్యలు తీరుస్తా

-ఆదపడుచులా ఆశీర్వదించండి

-11వ వార్డు అభ్యర్థి తిమ్మ రాజమ్మ



కళ్యాణదుర్గం,అక్టోబర్ 30 సీమవార్త : కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికలలో 11వ వార్డు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తిమ్మ రాజమ్మ శుక్రవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి ఆడపడుచుగా ఆశీర్వదించమని అభ్యర్థిస్తున్నారు. వార్డులో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తాగునీరు సమస్యలు లేకుండా చూస్తానని దయనీజీలు సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

గెలుపే లక్ష్యంగా ఇంటికి ప్రచారంలో దేవాంగం శీను.

... అండగా వెంట నడిచిన పార్టీ శ్రేణులు.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త గోరంట్ల పట్టణంలోని 2 వ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేవాంగం శ్రీనివాసులు తన గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా 2 వ ఎంపీటీసీ పరిధిలోని కొలిమి చింతమాను వీధి, ఎండల బండ వీధి, చర్చి ఏరియా వంటి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీనివాసులు వెంట పార్టీ నాయకులు గిరిధర్ గౌడ్, కురుబ మల్లికార్జున, షామీర్ భాష, గడ్డం ప్రభాకర, నరసింహులు, మామిడికాయల హరి లు ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి అండగా నిలిచారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ఇంటింటికి సంక్షేమ ఫలాలు రెట్టింపు అవుతాయని అందుకోసం ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార హోరు టిడిపి ఎంపిటిసి అభ్యర్థి ప్రమీలమ్మ నాగరాజు



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని మద్దనకుంట తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పుల్లికుంట టిడిపి సీనియర్ నాయకులు ప్రమీలమ్మ నాగరాజ్ లు శుక్రవారం మద్దనకుంట గ్రామంలో ఎన్నికల ప్రచార హోరును పసుపు సైనికుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, టిడిపి నాయకుడు బి ఎల్ ఆర్ వీరక్యాతరాయప్ప, మాజీ సర్పంచ్ పుల్లికుంటరాజు,అశోక్, డీలర్ సురేష్,తిప్పన్న తదితరులతోపాటు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనతో పాటు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు.

దర్గా వన్నూరు గ్రామంలో వైభవంగా వన్నూనారు స్వామి వరుసు వేడుకలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. గ్రామ ప్రధాన వీధుల గుండా ఘనంగా స్వామివారి ఊరేగింపు



బొమ్మనహాల్, అక్టోబర్ 30 (సీమవార్త): బొమ్మనహాళ్ మండల పరిధిలోని దర్గా హోన్నూర్ గ్రామంలో వన్నూరు స్వామి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారికి ప్రత్యేక పూజలు, సంప్రదాయబద్ధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఊరేగింపును ఘనంగా చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, యువకులు, చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా గ్రామ ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను తిలకించారు. స్వామివారి ఊరేగింపుతో గ్రామమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే ఈ వేడుకలను గ్రామస్తులు ఐకమత్యంతో జరుపుకోవడం విశేషం. గ్రామ ప్రజల సహకారంతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉనారు స్వామి దర్గా కమిటీ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, యువకులు, మహిళలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

విరుపసముద్రంలోఇంటింటికి టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం



అమరాపురం అక్టోబర్ 30 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని విరుపసముద్రం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీఅభ్యర్థిని శ్వేత నగేష్ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, టిడిపి పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజ్, నాయకుడు ప్రకాష్ తదితరులకు సమక్షంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనతో పాటు వలస గ్రామానికి చెందిన సుపరిచితుడు సీనియర్ నాయకుడు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

బాధ్యతలు చేపట్టిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపిన కౌన్సిలర్



ప్రొద్దుటూరు, అక్టోబర్ 30 (సీమవార్త): 17వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై కౌన్సిలర్ వి.ఎస్. షేర్ అలీ ప్రత్యేక దృష్టి సారించారు. వార్డులో మురికి కాలువకు గ్రిల్ లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్పందించి గ్రిల్ ఏర్పాటు చేయించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాల కల్పన, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కౌన్సిలర్ షేర్ అలీని అభినందిస్తున్నారు.

వైసీపీ అభ్యర్థి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ముమ్మర ప్రచారం



సోమందేపల్లి అక్టోబర్ 30 సీమ వార్త స్థానిక ఎన్నికల పోరులో వైసీపీ అభ్యర్థి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఓటు కోసం ముమ్మర ప్రచారం చేశారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి క్రాస్ లో వైసీపీ అభ్యర్థులు జడ్పీటీసీ అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు తో సహా 14 మంది ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలర్ శ్రీనివాసులు, నరసింహమూర్తి యాదవ్, నరసింహమూర్తి, పురుషోత్తం రెడ్డి, గూడూరు రమేష్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో ప్రజల తీర్పునకు అవకాశం లేకుండా చేశారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 30, (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే అవకాశం కల్పించకుండా, ప్రతిపక్ష అభ్యర్థులను పోటీకి దూరం చేసి అధికార పార్టీ నాయకులు ఏకగ్రీవాలు సాధించారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక రామేశ్వరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 2.47 లక్షల మంది ఓటర్లు తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా వెల్లడించే అవకాశం కోల్పోయారని అన్నారు. దాదాపు 13 రోజుల తర్వాత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నిర్వహించిన సమావేశంలో వాస్తవాలకు విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. నామినేషన్ల దాఖలు, పరిశీలన సమయంలో జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలే ఎన్నికల నిర్వహణలో ఎదురైన అడ్డంకులను స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికార బలం, ఆర్థిక బలంతో అధికారులను, పోలీసులను ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకున్నారని రాచమల్లు ఆరోపించారు. ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేకుండా ఏకగ్రీవాలు జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో తొమ్మిది వార్డులు మాత్రమే ఏకగ్రీవం కాగా, మిగిలిన 32 వార్డులకు ఎన్నికలు నిర్వహించామని గుర్తుచేశారు. అప్పట్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్న విషయాలను ఆ పార్టీ నాయకులనే అడిగి తెలుసుకోవాలని సూచించారు. గతంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని, అందుకు ప్రజలే సాక్ష్యమని చెప్పారు. గతంలో టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న ప్రవీణ్ రాజకీయ వైఖరిని ప్రస్తావిస్తూ, ఒకప్పుడు టీడీపీ, వైసీపీలకు సమదూరమని ప్రకటించిన ఆయన ఇప్పుడు టీడీపీ తరఫున ఎలా పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. కామనూరులో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కావాలని కోరిన సందర్భంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో తమకు ఉన్న ప్రజాబలాన్ని గుర్తించలేదా అని ప్రశ్నించారు. తనకు, పోరెడ్డి నరసింహ రెడ్డికి మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం తగదని రాచమల్లు అన్నారు. తామిద్దరం అన్నదమ్ముల్లాంటి వారమని, పార్టీ కార్యకర్తలందరినీ సోదరులుగా భావిస్తానని స్పష్టం చేశారు. పరిషత్ ఎన్నికల సమయంలో రాజుపాలెంలో రెండు, ప్రొద్దుటూరులో ఐదు నుంచి ఆరు స్థానాలు ఇస్తామని ప్రతిపాదించినా తాము అంగీకరించలేదన్నారు. తమ కార్యకర్తలు ధైర్యంగా నామినేషన్లు వేసేందుకు ముందుకొచ్చారని తెలిపారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల తరఫున పోరాటం చేస్తానని, వరదరాజులరెడ్డి కుటుంబంతో రాజకీయ పోరాటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కులాలు, ఉపకులాల ప్రస్తావన తీసుకురావడం బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యేకు తగదని రాచమల్లు విమర్శించారు. సుమారు 40 ఏళ్ల క్రితమే కుల ప్రస్తావనను రాజకీయాల్లోకి తీసుకొచ్చారని ఆరోపించారు. వైఎస్ జగన్ అభ్యర్థులకు కులం, ఉపకులాలను ప్రాతిపదికగా తీసుకోకుండా, వారి పట్ల ఉన్న నమ్మకం, అభిమానాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి



వరదరాజులరెడ్డికి ఆరుసార్లు టికెట్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, కులాల మధ్య విభేదాలు సృష్టించే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలని సూచించారు. 2029 ఎన్నికల్లో జగన్ జీరో అవుతారన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలను రాచమల్లు ఖండించారు. ప్రస్తుత ఎన్నికల్లో వివిధ ప్రలోభాల ప్రభావంతో ప్రజలు ఓట్లు వేసి ఉండవచ్చని, భవిష్యత్తులో ప్రజలే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు. 2029లో జగన్ హీరోగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీకి ప్రజల మద్దతుపై అంత నమ్మకం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వేచ్ఛగా పోటీకి అవకాశం కల్పించి గెలవాలని ప్రశ్నించారు. 52 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కారమైనట్లు కాదన్నారు. 2014, 2019 ఎన్నికల్లో బలహీనమైన అభ్యర్థులు పోటీలో ఉండటం వల్లే తాను గెలిచానన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందిస్తూ, 2014లో నంద్యాల వరదరాజులరెడ్డిపైనే, 2019లో మల్లెల లింగారెడ్డిపైనే విజయం సాధించానని రాచమల్లు గుర్తుచేశారు. ఎన్నికల్లో ఎవరి బలమెంతో నిర్ణయించేది ప్రజలేనని, ప్రజల తీర్పే అంతిమమని పేర్కొన్నారు.

హస్తం ను గెలిపిస్తే... గోరంట్లకు కృష్ణ నీళ్లు తెస్తా.

.... ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సునీతమ్మ హామీ.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త గోరంట్ల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయ సునీతమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వడిగేపల్లి, రెడ్డి చెరువు పల్లి, బూదిలి, నార్సంపల్లి పంచాయతీల్లో విస్తృతంగా పర్యటన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పెనుగొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు దస్తగిరి రాగిమాకులపల్లి నరసింహులు రఘునాథ్ నాగరాజు మాదన్న తదితరులు పాల్గొన్నారు

ఆదరించండి-అభివృద్ధి చేస్తావార్డు సమస్యలు సమస్యలు తీరుస్తా.

-ఆదపడుచులా ఆశీర్వదించండి

-22వ వార్డు అభ్యర్థి వీటీ శ్వేతా



కళ్యాణదుర్గం,అక్టోబర్ 30 సీమ వార్త. కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికలలో 22వ వార్డు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీటీ శ్వేతా శుక్రవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి ఆడపడుచుగా ఆశీర్వదించమని అభ్యర్థిస్తున్నారు. వార్డులో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తాగునీరు సమస్యలు లేకుండా చూస్తానని దయనీజీలు సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

పదేళ్ల పాలనలో... అన్ లిమిటెడ్ డెవలప్మెంట్ చేసాం..!!

హిందూపురం: అక్టోబర్ 30 సీమ వార్త. హిందూపురం నియోజకవర్గం లో పదేళ్ల టిడిపి పాలనలో అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాం.. కూటమి ప్రభుత్వశీ లో మరింత అభివృద్ధి సాధించబోతున్నామని హిందూపుర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా హిందూపురంలో శుక్రవారం వివిధ వార్డులలో బాలయ్య ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారానికి బాలయ్య గ్రాండ్ ఫినిషింగ్.. ! తో భారీ ర్యాలీ, ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ లో మాట్లాడారు. వాల్మీకి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు బాలయ్య రోడ్ షో లో అడుగడుగునా ఎమ్మెల్యే బాలకృష్ణకు అభిమానులు, ప్రజల స్వాగతం పలికారు. ప్రచార ర్యాలీలో కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను పరిచయం చేస్తూ ఎమ్మెల్యే బాలకృష్ణ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ప్రచారానికి ముగింపు పలుకుతూ ఎన్టీఆర్ కూడలిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు..వాల్మీకి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు అభిమానుల కోలాహలం కనిపించింది. ప్రచారంలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా సభలో బాలకృష్ణ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో రూ . వందల కోట్లు తో నిర్మాణాలు చేపట్టామన్నారు. క్రీడల అభివృద్ధి కోసం గ్రౌండ్ లో టెన్నిస్ కోర్టు, అన్ని సదుపాయాలతో కాయగూరల మార్కెట్ అభివృద్ధి, నిర్మాణం, రూ.కోట్ల రూపాయలతో రైల్వే సిసి రోడ్డు నిర్మాణం, అన్ని వార్డులలో రోడ్లు డ్రైన్లు, పశువుల ఆసుపత్రి భవనం, పట్టుగుళ్ల మార్కెట్ నిర్మాణం, అంబేద్కర్ భవన నిర్మాణం, బాలాజీ సర్కిల్ నుంచి ధరంపురం వరకు సిసి రోడ్ విమానం చేపట్టం, సోమిందేపల్లి వరకు హైవే రోడ్డు నిర్మాణం, వేలాపురం నుంచి శిర హైవే రోడ్డు నిర్మాణం, లేపాక్షి నాలెడ్జ్ హబ్, పట్టణ ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించాలని ఉద్దేశంతో కొత్తగా పైపులైన్ కు నిర్మాణం చేపట్టబోతున్నాం. ప్రజలు, పిల్లల వినోదం కోసం పార్కుల నిర్మాణం, వీటితో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం హిందూపురంలో రాష్ట్రంలో మోడల్ గా ఏర్పాటు చేయబోతున్నామని స్పష్టం చేశారు. 15 ఏళ్లలో ఎమ్మెల్యే బాలకృష్ణ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించిన బాలయ్య వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పురం అభివృద్ధి కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ఆశీర్వదించి కూటమి ప్రభుత్వ అభ్యర్థుల విజయకేతనం ఎగురవేయాలన్నారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మంజునాథ్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ప్రచార ముగింపు సభతో హిందూపురంలో ప్రచార ముగింపు వేళ రాజకీయ సందడి నెలకొంది. అనంతరం

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మంజునాథ్ మాట్లాడుతూ ప్రజల పట్టణ ప్రజల సంక్షేమం పట్టణ అభివృద్ధి కోసం తాను నిజం పనిచేస్తానన్నారు. వాటిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో పూర్తి చేస్తానన్నారు. మా నాన్న ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేశారు అలాగే తాను కూడా ఎన్టీఆర్ కుమారుడైన ఎమ్మెల్యే బాలకృష్ణ నాయకత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. కుల మత పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధికి తాను శయ శక్తుల కృషి చేస్తానన్నారు. పట్టణంలోని ఉద్యోగ వ్యాపార వర్గాలకు అన్ని రకాలుగా సహకరిస్తాను. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పనిచేస్తానని చెప్పారు. ప్రచార, బహిరంగ సభ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపిస్తే,....

రాష్ట్రంలోని ఆదర్శంగా దుర్గం మున్సిపాలిటీ..!!

-మొదటిపేజీ తరువాయి

స్వాగతం పలికారు. రోడ్ షోలో ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలంటే చైర్‌పర్సన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులందరికీ ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. నవంబర్ 1న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల విజయమే కీలకమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించి కూటమికి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ముఖ్యంగా మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పట్టించుకోకపోగా, ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడామని తెలిపారు. రాబోయే రెండున్నరేళ్లలో మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తి చేసి, గతంలో భవనాలు కోల్పోయిన వారికి తిరిగి వసతి కల్పిస్తామన్నారు. అలాగే రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తోపుడు బండ్లు, పండ్ల వ్యాపారులకు కూడా అనువైన స్థలాలు కేటాయించి వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో తాగునీటి సమస్యలను గత ప్రభుత్వంలోని కాంట్రాక్టర్లే సృష్టించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా టవర్ క్లాక్ నిర్మాణం చేపట్టి, ప్రధాన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం పది నెలల్లోనే అభివృద్ధికి పునాదులు వేశామని, గతంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ మొత్తం వైసీపీకి చెందిన వారే ఉండటంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే మున్సిపల్ చైర్మన్‌కు గౌరవప్రదమైన స్థానం కల్పించామని, గతంలో మున్సిపల్ చైర్మన్‌కు కనీసం కుర్చీ కూడా వేయకుండా పదవిని అవమానించిన పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులకు గౌరవం ఇస్తూ పట్టణ అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగడమే తమ లక్ష్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత రైతులు ఎదురుచూస్తున్న కృష్ణా జలాలను చాపిరి చెరువుకు తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 2028 నాటికి పూర్తిస్థాయిలో కృష్ణా జలాలను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మరో కోనసీమగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కళ్యాణదుర్గం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను అమలు చేసి పట్టణ రూపురేఖలను మారుస్తామని ఎంపీ, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మి తిమ్మరాజుతో పాటు కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కే ఎల్ డి 6: చైర్ పర్సన్ అభ్యర్థి పర్యటిస్తున్న దృశ్యం

ఆదరించండి-అభివృద్ధి చేస్తా

-- మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

-ఆడపడుచులా ఆశీర్వదించండి

-22వ వార్డు అభ్యర్థి వీటీ శ్వేతా

కళ్యాణదుర్గం,అక్టోబర్ 30 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికలలో టిడిపి చైర్ పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుట్టా లక్ష్మి తిమ్మరాజు శుక్రవారం పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి ఆడపడుచుగా ఆశీర్వదించమని అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మార్గదర్శకత్వంలో మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే వార్డుల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తాగునీరు సమస్యలు లేకుండా చూస్తానని, డ్రైనేజీలు సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నార్సింపల్లెలో సైకిల్ గెలుపుకు ప్రచారం.

... పాల్గొన్న ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్, పరిశీలకులు కొత్తపల్లి నరసింహులుఎ



గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త. గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి జి. నాగభూషణ్ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవా నరసింహప్ప తో పాటు కూటమి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి జి. నాగభూషణ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా నాగభూషణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు, ఆశీర్వాదాలతో తనను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పచ్చ అశోక్, వృషభ దేవుడు, మార్కెట్ యాడ్ డైరెక్టర్ చాంద్ బాషా. స్థానిక నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి సైకిల్ గుర్తే ఆయుధం..!!

తాడిపత్రి, అక్టోబర్ 30 సీమ వార్త:



తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శుక్రవారం చివరి రోజు సైకిల్ స్పీడు అమాంతం పెరిగింది. తాడిపత్రి పట్టణంలో కూటమి గాలి బలంగా వీస్తోందని నిరూపిస్తూ తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి నిర్వహించిన భారీ ప్రచారానికి ప్రజల నుండి జన నీరాజనం లభించింది.

పట్టణంలోని ప్రధాన కూడళ్లైన మెయిన్ బజార్, సీబీ రోడ్డులో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి దుకాణానికి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యే రాకతో మెయిన్ బజార్ మొత్తం పసుపు జెండాలతో నిండిపోయింది. "జై టీడీపీ, జై జేసీ" నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. "తాడిపత్రి పట్టణ సమగ్ర అభివృద్ధికి సైకిల్ గుర్తే ఏకైక ఆయుధం. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి తాడిపత్రికి రావాలంటే మున్సిపల్ కౌన్సిల్ లో కూటమి జెండా ఎగరాలి. గత వైసీపీ పాలనలో తాడిపత్రి అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మళ్లీ మన తాడిపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ పట్టణంగా నిలబెడదాం. తాడిపత్రి భవిష్యత్తు కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి" అని పిలుపునిచ్చారు.

తాడిపత్రిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు, మెయిన్ బజార్ సుందరీకరణ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది. పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ప్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా చేరుకోవడానికి ఈ నిర్మాణ వ్యయాల పెరుగుదలే ప్రధాన కారణం.ఈ సంక్షోభం నుంచి నిర్మాణ రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని నరెడ్కో , క్రెడాయ్ వంటి రియల్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిర్మాణ సామాగ్రిపై విధిస్తున్న జీఎస్టీ శ్లాబులను తగ్గించాలని, సిమెంట్ మరియు స్టీల్ ధరల కృత్రిమ పెంపుదలను అరికట్టేందుకు ఒక నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గితేనే గృహ కొనుగోలుదారులకు ఉపశమనం లభించడంతో పాటు రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తుందని బిల్డర్లు పేర్కొంటున్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

హైదరాబాద్ మలక్‌పేట్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై పోలీసులు తనిఖీలునిర్వహించారు. మూసారాంబాగ్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడింది. ఆటోలో అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తరలిస్తుండగా ఎస్ఐ తేజ్య నాయక్ బృందం గుర్తించింది. ఆటో డ్రైవర్ను విచారించగా సిరిపురం కాలనీలోని గోదాములో భారీ నిల్వలుబయటపడ్డాయి. పోలీసులు గోదామును తనిఖీ చేసి నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి మధుసూదన్ (61), ఆటో డ్రైవర్ ధూప సుధాకర్ను అదుపులోకి తీసుకున్నారు. గుడిమల్కాపూర్, కిషన్‌బాగ్ ప్రాంతాల నుంచి పొగాకు ఉత్పత్తులు తీసుకొచ్చి మలక్‌పేట్ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడి అయింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసారు.